



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 3 జూలై 2025 పేజీలు 11

# మంచి విద్యతో విద్యార్థులను తీర్చిదిద్దాలి

**శ్రీ హర్ష టెక్నో ఉస్కెమూరి బాలకృష్ణ మెమోరియల్ బ్లాక్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 02):మంచి విద్యతో విద్యార్థులను తీర్చిదిద్ది, వారికి జ్ఞానం, నైపుణ్యాలు, విలువలు నేర్పించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీ హర్ష టెక్నో స్కూల్ ఉపాధ్యాయులకు సూచించారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో శ్రీ హర్ష టెక్నో, ఉస్కెమూరి బాలకృష్ణ మెమోరియల్ బ్లాక్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆమె బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముందు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్, కర్రస్పాండెంట్ శిరీష బాలకృష్ణ, స్కూల్ యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మిగతా 2లో

# లక్ష్మినర్సింహుడి అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- కుటుంబీకులతో కలిసి యాదాద్రి లక్ష్మినర్సింహ్మాస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి
- వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలంతా ఆనందంగా ఉండాలని స్వామివారికి పూజలు నిర్వహించిన పట్నం మహేందర్‌రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 01): లక్ష్మినర్సింహుడి అనుగ్రహం చేకూరి తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ యేడాది వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా పాడిపంటలతో ఆనందంగా ఉండాలని ఆయన లక్ష్మినర్సింహ్మాస్వామిని వేడుకున్నారు. ఈమేరకు తన కుమారుడు పట్నం రనీష్‌రెడ్డి, కుటుంబీకులతో కలిసి బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి యాదాద్రి లక్ష్మినర్సింహ్మాస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు ఆయనకు ఘనస్వాగతం పలికిన అనంతరం మహేందర్‌రెడ్డి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పవిత్ర పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకచొరవ చూపుతున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో ఈ ఆలయం ప్రపంచ దేశాల దృష్టిని ఆ కర్షించేలా ప్రభుత్వం తీర్చిదిద్దనున్నట్లు మహేందర్‌రెడ్డి తెలిపారు.

# మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేద్దాం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై2): మల్లిఖార్జున ఖర్గే బహిరంగ సభ జులై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనంను విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ కిచన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్, చెవేళ్ల పార్లమెంట్ అబ్జర్వర్, నారాయణ పేట్ ఎమ్మెల్యే చిత్తెం పర్ణికరెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేవేళ్ల పార్లమెంట్ ప్రిపరేటరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇక్కడ మాత్రం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అందరి కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తూ పని చేస్తామని, సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని, మీ అందరినీ గెలిపించేంతవరకు మేము ఇక్కడే ఉంటామని తెలిపారు. మల్లికార్జున ఖర్గే సభను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కదలిరవాలని పార్టీకి బలాన్ని చేకూర్చే సమయవచ్చిదని అని పిలుపునిచ్చారు. సభ ద్వారా ఖర్గే ఆలోచనలు, సందేశం ప్రజలకు చేరాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇది చరిత్రాత్మక వేదిక అవుతుందని నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, కందుకూర్ మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి,కూన యాదయ్య,కాకీ ఈశ్వర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 02): వికారాబాద్ జిల్లా కేంద్రం లోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఉన్న సుభాష్ నగర్ కాలనీకి చెందిన పురాతన హనుమాన్ దేవాలయంలోని హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు... మంగళవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగి ఉంటుందని తెలుస్తుంది. విషయం బయటకు తెలియడంతో హిందూ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మతకల్లోహాలు సృష్టించేలా వ్యవహరించి తప్పు చేసిన వారిని పట్టుకుని వెంటనే శిక్షించాలని రోడ్డు పైకి వచ్చి ధర్నాకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాలను పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు. త్వరలోనే దుండగులను పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు. ఇలా మతకల్లోహాలు సృష్టించే పనులు చేసిన వారిని ఉపేక్షించబోమని అన్నారు.

# రాజ్యాధికారం దిశగా పయనించాలి...

- బీసీల ఐక్యత కోసం కృషి చేయాలి
- సంఘటితంగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలి
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**మేడిపల్లి మేజర్ న్యూస్ జులై 02** బీసీల ఐక్యత కోసం కృషి చేస్తూ రాజ్యాధికారం దిశగా పయనించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులుగా గెలుపొందిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ తో నూతన కార్యవర్గం బుధవారం క్యూ న్యూస్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా తీన్మార్ మల్లన్నను కలవడంతో నూతన కార్యవర్గాన్ని ఆయన ఘనంగా సన్మానించారు.అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మున్నూరు కాపుల సంఘం ఎన్నికల ద్వారా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి లను ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపులందరు ఐక్యమత్యం అవుతూ బీసి కులాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు పయనించాలని కోరారు. ఎల్ల వేళల నా వంతు కర్తవ్యంగా సంఘానికి అండగా ఉంటానని తెలిపారు. మున్నూరు కాపులను గ్రామ స్థాయి నుండి పటిష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సర్దార్ పుటం పూరీషోత్తం రావు పటేల్,ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్,కోశాదికారి కంచి సత్యనారాయణ పటేల్,కార్యనిర్వాహన అధ్యక్షులు బుక్క వేణు గోపాల్ పటేల్,తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ మాజీ అధ్యక్షులు కాశెట్టి ఆనంద్,నల్గొండ జిల్లా అధ్యక్షులు వాసదేవుల వెంకట నర్సయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి నేతి వెంలాటేశ్వర్లు పటేల్,మిర్యాలగూడా కోఆర్డినేటర్ పందిరి వేణు పటేల్, అంబర్ పేట కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ పటేల్,పీర్జాదిగూడా సంఘం అధ్యక్షులు పర్వతాపురం చందు పటేల్,మట్టి బాల రాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
3 జూలై 2025

# నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే

- కొల్కులపల్లి జి.పికి ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో మొదటివిడతగా **39** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మండలంలోనే **86**శాతం పూర్తితో కొల్కులపల్లి టాప్ పోజిషన్
- నిర్మాణదశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటికే **5** ఇండ్లకు మొదటి బిల్లు మంజూరు
- కొల్కులపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ, ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలనలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 02): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలానికి ఒక్క డబుల్‌బెడ్ రూం ఇల్లు మంజూరు కాలేదని, కాని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో కల్వకుర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటు అధనంగా మరో వెయ్యి ఇండ్లు ప్రభుత్వం మంజూరుచేసిందని, ఇందులో మాడ్గుల మండలానికి 504 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతికి మొదటి విడతలో 39 ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి కేటాయించినట్లు ఆయన వివరించారు. ఈమేరకు కొల్కులపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు పోలె శోభకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూమిపూజ చేసారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పడాల మురళి చేపట్టిన ఇంటి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులంతా ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టి తద్వారా నిర్మాణ పురోగతిని బట్టి విడతల వారీగా 5లక్షల రూపాయల బిల్లులు పొందాలని సూచించారు. గత ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకు 3లక్షల రూపాయలతో డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరుచేస్తామని తొమ్మిదిన్నరేండ్లుగా కాలయాపన చేస్తూ కాలం గడిపిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని నిరుపేదలంతా సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. కొల్కులపల్లి గ్రామపంచాయతికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో ఇప్పటికే 37 ఇండ్లు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని, ఇందులో 10 ఇండ్లలో 5 ఇండ్ల లబ్ధిదారులకు మొదటి బిల్లులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు , మరో 5 ఇండ్లకు రెండు మూడు రోజుల్లో బిల్లులు జమ కానున్నట్లు వివరించారు. మిగతా ఇండ్ల నిర్మాణాలు సైతం ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి చేసుకుంటే వారందరికి బిల్లులు మంజూరుచేయించనున్నట్లు బికెఆర్ వివరించారు. మాడ్గుల మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొల్కులపల్లి 86శాతం పనులు పూర్తిచేసి మండలంలోనే టాప్ పోజిషన్‌లో ఉన్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, లబ్ధిదారులు రాములు, బుర్రి కరుణాకర్, జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, యాదయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్‌కి ఘన సన్మానం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 02): ఇటీవల పదవీ విరమణ పొందిన కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ ఇటీవల పదవి విరమణ పొందిన నేపథ్యంలో బుధవారం నాడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తోపాటు పలువురు నాయకులు, నేతలు ఎం.ఎం.సి ఆర్.జ్ఞానేశ్వర్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన స్థానిక కార్పొరేషన్ నాయకులతో కలిసి ఘనసత్కారం అందజేశారు. అనంతరం జాతీయ తపాలా శాఖ నుండి పదవి విరమణ పొందిన విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ రాజేందర్ రెడ్డిని కూడా మర్యాదపూర్వకంగా కలిసి పదవీ విరమణ శుభాకాంక్షలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, కిషోర్, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సూర ప్రభాకర్, తిరుపతిరెడ్డి, దేవేందర్, దామోదర్ రెడ్డి, విక్కీ సాగర్, లత, కాసోజు,అర్పితా చారి, నరసింహ, నగేష్, రవీందర్ రెడ్డి, ప్రదీప్, సాయి, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలతో పర్యావరణం సురక్షితం

**100 రోజుల ప్రణాళికలో భాగంగా జల్ పల్లిలో వన మహోత్సవ కార్యక్రమం**




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 02):ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో జల్ పల్లి మున్సిపాలిటీ పర్యావరణం సురక్షితంగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ, బృందావన కాలనీలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బృందావన కాలనీలో 586 మొక్కలు నాటడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జల్ పల్లి పర్యావరణం బాగుండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చూడాలన్నారు. భూమిపై కాలుష్యం తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఇస్రత్ ఆయేషా, ఎఫ్ఆర్ ఓ సుధీర్, వర్క్ ఇన్స్పెక్టర్ రతన్, పర్యావరణ అధికారి శ్రీనివాస్, టీఎంసీ కల్పన, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, ఆర్పీలు కృష్ణవేణి, రాధా, సుగుణ, ఫాతిమా, సరిత, ఒబీలు అంజమ్మ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి ఏఎంసి మాజీ వైస్‌చైర్మెన్ లక్ష్మీనారాయణగౌడ్ విరాళం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 02): కేశంపేట మండలం లింగంధనలో నూతనంగా నిర్మిస్తున్నపోచమ్మ గుడి నిర్మాణానికి షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ లక్ష్మీనారాయణగౌడ్ బుధవారం ఒక లక్ష పదకొండు వేలు విరాళం అందజేశారు. గ్రామస్థులు కోరిన వెంటనే విరాళం అందజేయడం పట్ల గ్రామస్తులు లక్ష్మీనారాయణగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల చిన్న రామస్వామి, కృష్ణయ్య, జంగయ్య, ఎన్.కృష్ణ, బాబు, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## మంచి విద్యతో విద్యార్థులను తీర్చిదిద్దాలి





**మొదటిపేజీ తరువాయి...** అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్య కళాపాలను వీక్షించి, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు అతి తక్కువ ఫీజు తీసుకొని విద్యను నేర్పించడం గొప్ప విషయమని అన్నారు. శ్రీరామ కాలనీలో పేద, మధ్య తరగతి ప్రజలు ఉంటారని, వారి పిల్లలకు మంచి చదువుతోపాటు, జ్ఞానం, నైపుణ్యాలు అందించి, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. తన కుమారుడు లేని లోటును విద్యార్థులలో చూసుకుంటూ, లాభం ఆశించకుండా విద్యార్థులకు చదువు నేర్పిస్తూ, వారి భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న శ్రీ హర్ష టెక్నో స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, పల్లపు శంకర్, షర్ఫుద్దీన్ హమేద్, యంజాల జనార్ధన్, యంజాల అర్జున్, స్కూల్ వైస్ చైర్మన్ ఉస్కెమూరి సుజాత, స్కూల్ అకాడమిక్ డీన్ కృష్ణారెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ వి స్వప్న, వి విష్ణు, డాక్టర్ సంతోష్, డాక్టర్ అనంతగుప్త, ఆంజనేయులు, నాగేష్ ముదిరాజ్, గుండు నర్సింగ్, వాసు బాబు, నాగభూషణం, ఆదిత్య స్కూల్ డైరెక్టర్ పి సూర్యనారాయణ, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షన్ పై సమీక్ష సమావేశం



ఆమనగల్లుమేజర్ న్యూస్ (జులై0 2) : నేడు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రంగారెడ్డి జిల్లా సీఈఓ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ శోభారాణి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు స్వచ్ఛ సర్వేక్షన్ పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2025 మరియు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 పై వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, హౌసింగ్ డిపార్ట్మెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బందికి ఓరియంటేషన్ కమ్ కన్వెర్జెన్స్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు అధికారులందరూ సకాలంలో సమావేశానికి హాజరుకావాలని సూచించారు.

# స్నేహానికి కాల పరిమితి లేదు!

- 27 ఏళ్ల తరువాత మళ్లీ కలిసిన కీసర జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు
- కీర్తిశేషులు బ్రహ్మచారి కుటుంబానికి 72,000 ఆర్థిక సాయం



**కీసర,మేజర్ న్యూస్ (జూలై 2):** "మనవాళ్లు ఎప్పుడు కలిసినా అదే పాఠశాల వాతావరణం!" – ఈ మాటలు కీసర మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో బుధవారం సందడిగా జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి అర్థాన్ని చాటుతున్నాయి. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1997–98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 27 సంవత్సరాల అనంతరం మళ్లీ కలిసి తమ మధుర జ్ఞాపకాలను పునరుక్తం చేసుకున్నారు.

ఈ సందర్భంగా, వారు తమ స్నేహితుడు కీర్తిశేషులు బ్రహ్మాచారి కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ.72,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. "బ్రహ్మాచారి మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాడు. అతడి కుటుంబానికి అండగా నిలవడం మాకు బాధ్యతగా భావిస్తున్నాం," అని వారు పేర్కొన్నారు. ఈ పూర్వ విద్యార్థుల కలయిక ఉత్సాహభరితంగా, ఆత్మీయతతో సాగింది. పాఠశాల జ్ఞాపకాలు, గురువుల గురించిన కృతజ్ఞతలు, అనుభవాలు అన్నీ ఒకే వేదికపై పునరావృతమయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆనందవంతమైన ముచ్చట్లు, భోజన సదస్సు ఈ సమావేశానికి విశేష ఆకర్షణగా నిలిచాయి.

బ్రహ్మాచారి కుటుంబ సభ్యులు ఈ సాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఇంత ప్రేమాభిమానాన్ని మేము ఊహించలేదు. ఇది మా కుటుంబానికి ఓ అండగా నిలిచింది," అని వారు ఉద్వేగంగా తెలిపారు. ఈ సంఘటన కొత్త తరం విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# అనంతగిరి గుట్టలో యువకుడు ఆత్మహత్య



**వికారాబాద్ మేజర్‌న్యూస్ (జూన్ 02):** ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతగిరి గుట్టలోని వ్యూపాయింట్ వద్ద చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... వనప్తి జిల్లా గోపాల్పేట్ మండల ఎదుట్ల గ్రామానికి చెందిన సంఘనమోని రమేష్ మంగళవారం ఇంటి నుండి బయటకు వెళ్లాడు. ఎంతసేపటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో మృతుని తండ్రి నరసింహా తన కొడుకు గురించి వెతికి ఎక్కడ ఎలాంటి ఆచూకీ లేనందున నిన్న గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని ఫోన్ లొకేషన్ అనంతగిరిగుట్టపై చూపించగా బుధవారం ఉదయం వికారాబాద్‌లోని అనంతగిరి గుట్ట, గుడి సమీపాన వెతుకుతుండగా స్కూటీ టిఎస్ 13 ఈఎమ్ 8580 గల గలది వ్యూ పాయింట్ వద్ద పార్క్ చేసి ఉంది. వ్యూ పాయింట్ కి పడమర దిశన గుట్ట దిగువ భాగానకు వెళ్లగా అక్కడ తాటి చెట్టుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని చనిపోయి వేలాడుతూ కనిపించాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంట్లో ఎవరికి చెప్పకాలేక మనస్థాపంతో ఇక్కడికి వచ్చి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చు అని మృతుని తండ్రి నరసింహా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీస్‌లకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచారం వెంకటేశం
- రొంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ చేసిన ఎంపీడీవో రాములు

**బంటారం మేజర్ న్యూస్ (జులై 02):** బంటారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో ఎంపీడీవో రాములు హౌసింగ్ ఏఇ రమేష్ పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ మంద శంకరయ్య బుధవారం రొంపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్థానికులతో కలిసి మార్కౌట్ చేశారు. లబ్ధిదారులు నియమ నిబంధన ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలి ఇందిరమ్మ కమిటీ సభ్యులు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పోచారం వెంకటేశం రొంపల్లి మాజీ సర్పంచ్ రాధాకృష్ణ గౌడ్. మాజీ సర్పంచ్ భర్త కోట సంగమేశ్వర్ వీరు మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మాట ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కల నెరవేస్తుందని అన్నారు. రొంపల్లి గ్రామంలో అర్హుల నిరుపేదలకు మొదటి దశ లో ఇరవై ఒక్క ఇల్లు శాంక్షన్ అయ్యాయి. వారిలో మొదటగా 9 ఇండ్లకు గాను మార్కౌట్ చేయడం జరిగిందని మార్కౌట్ చేసిన వారిలో ఇందోల్ సుగుణమ్మ,. గొల్ల లక్ష్మి, మొల్ల రజాక్, మల్కనీ కాశమ్మ ఇందొల్ మానికమ్మ, మొల్ల అజ్మొదిన్, ఎండి గోరే పాషా, మీ దొడ్డి సుగుణమ్మ, కావాలి కళావతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాధాకృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ భర్త కోట సంగమేశ్వర్, గ్రామస్తులు తలారి వెంకటేశం, జనగామ్ ప్రభాకర్, కొల్లూరు శేఖర్, నట్టల బాలప్ప, లబ్ధిదారులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లకు మార్కౌట్ వేస్తున్న దృశ్యం.

# మానవ అక్రమ రవాణాను అడ్డుకోని మహిళలకు రక్షణ కల్పిద్దాం- సిడిపిఓ స్వాతి




**ఘటకేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 02) :** మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకున్నప్పుడే మన ఆడపిల్లలను రక్షించుకోవచ్చునని సిడిపిఓ స్వాతి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎన్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అల్వాల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రజ్వల సీనియర్ కో ఆర్డినేటర్ సురేష్ కుమార్ తో కలసి జ్యోతి ప్రజ్వాల చేసి ప్రారంభించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ పేద మధ్య తరగతి బాలికలు, మహిళలే ఎక్కువగా అక్రమ రవాణాకు గురైతున్నా రని, క్షేత్ర స్థాయిలో పాఠశాలలో, మహిళా సంఘాల వారికి అవగాహణ కల్పించాలని సూచించారు. అంతకు ముందు ప్రజ్వల సీనియర్ కో ఆర్డినేటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిర్మూలనకు గత 29 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని 29,600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వై జర్స్ సత్యమ్మ, మణెమ్మ, ప్రజ్వల అసిస్టెంట్ కో ఆర్డినేటర్ అంబర్ సింగ్, మితాలి రాజ్, భూపాల్, అంగన్ వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు నిబద్ధతో విధులు నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఏఈఆర్‌వోలు, ఏఎల్ఎమ్‌టీలు

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 2):** ఉద్యోగులు ఎన్నికల్లో విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా నిబద్ధతో పని చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మాస్టర్ ట్రైనర్స్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం మాస్టర్ ట్రైనర్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో కొడంగల్ నియోజకవర్గంలోని ఏఈఆర్‌వోలు (అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్), ఏఎల్ఎమ్‌టీ (అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్)లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొనే ఉద్యోగులు జవాబుదారిగా ఉండాలన్నారు. బీఎల్‌వో (బూత్ లెవల్ ఆఫీసర్స్)లకు గురువారం నుంచి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొడంగల్ మండల సిబ్బందికి, ఈ నెల 8న బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల సిబ్బందికి బొంరాస్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో, 10న దౌల్తాబాద్ మండల సిబ్బందికి దౌల్తాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ రవికుమార్, అబ్దుల్ హక్, క్రాంతికుమార్, సాయిలు, భీమయ్య, బుడ్డయ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాల తహసీల్దార్‌లు, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఏఈఆర్‌వోలు, ఏఎల్ఎమ్‌టీలు

### యంనంపేట్ నల్ల పోచమ్మ ఆలయానికి దారి లేకుండా చేసిన

# రియల్ ఎస్టేట్ సంస్థపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు పిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 02) :** పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ గ్రామంలోని పురాతనమైన నల్ల పోచమ్మ దేవాలయాని దారిలేకుండా చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కొంతమంది మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డికి పిర్యాదు పత్రం అందజేశారు.

యంనంపేట్ లోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన తమ నల్ల పోచమ్మ గుడికి వెళ్ళకుండా సుచిరిండియా రియల్ ఎస్టేట్ సంస్థ ప్రహారి గోడ నిర్మిస్తున్నారని, దీని వలన గుడికి వెళ్ళాలి అన్న, అమ్మవారికి బోనాలు సమర్పించాలి అన్న దారి లేకుండా పోతుందని, పురాతనమైన గుడికి ఉద్దేశ్య పూర్వకంగా సదర్ రియల్ ఎస్టేట్ సంస్థ దారి లేకుండా ప్రహారి గోడ నిర్మిస్తున్నారని పిర్యాదులో పేర్కొన్నారు. సదర్ రియల్ ఎస్టేట్ సంస్థపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.



# జర్నలిస్టుల లక్ష్యాలను దెబ్బతీసే కుట్ర

**ఇండ్ల స్థలాలపై అపోహలు వీడండి**

**టిడబ్ల్యూజేఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 02): జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అంతిమ లక్ష్యమని, జర్నలిస్టుల మధ్య అగాదం సృష్టించి వృత్తి పరమైన ఇబ్బందులు కలిగేలా చేసే కుట్రలు జరుగుతున్నాయని టిడబ్లూజేఎఫ్ షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని దేవి గ్రాండ్ కాన్ఫిరెన్స్ హాల్‌లో షాద్‌నగర్ నియోజకవర్గ డివిజన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వర్కింగ్ జర్నలిస్టు నాయకులు లక్కాకుల రమేశ్‌కుమార్, నర్సింహ్మా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలు, ఇటీవల జరిగిన మీడియాపై దాడి, ఇండ్ల స్థలాల సాదన వంటి అంశాలపై చర్చించారు. అనంతరం డివిజన్ కమిటీ అద్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుత షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇండ్ల స్థలాలు తొలి దశలో పనిచేసిన వారికి మూడు దశాబ్దాల క్రితం కేటాయించారని గుర్తుచేశారు. మలిదశ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో పాలకుల దాటవేత దోరణి కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో కొంతమంది జర్నలిస్టులకు ప్రస్తుత ఎమ్మెల్యే ఇండ్ల స్థలాలు ఇచ్చారని కావాలని కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని జర్నలిస్టులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. జర్నలిస్టు సంఘాలు, ప్రతినిధుల మధ్య తగాదాలు పెట్టాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి పుకార్లు శికార్లు చేస్తున్నాయని తెలిపారు. అటువంటి సంఘటనలు ఏవైనా జరిగితే టిడబ్లూజేఎఫ్ ఆద్వర్యంలో బారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లయిన ఇండ్ల స్థలాల విషయంలో గత పాలకులు విస్మరించారని ,ప్రస్తుత పాలకులు కాలయాపన చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా సమాజంలో నాలుగవ స్తంభంగా వెలుగొందుతున్న జర్నలిజంపై కొందరు దాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఇంతేకాక తప్పుడు కేసులు నమోదు చేసి భయాందోళనలకు గురిచేస్తున్నారని ఇది పత్రికా స్వేచ్ఛకు ,ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాధకరమన్నారు. ఇలాంటి ఘటనలకు వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. జర్నలిస్టుల ఇండ్ల సాదనే లక్ష్యంగా ఫెడరేషన్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఇందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. కొంతమంది జర్నలిస్టులలోని ఐక్యత లోపించే విదంగా అంతర్గత కార్యాచరణ రూపొందించుకుంటున్నారని, ఇది జర్నలిస్టు సమాజానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇలాంటి కుతంత్రాలు చేసే వారి పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొందరు రాజకీయ పార్టీ నాయకులు మీడియాను టార్గెట్ చేసి వాస్తవాలను భయటకు రాకుండా కుట్ర చేస్తున్నారని ఆ కుట్రలను త్వరలోనే విఫలం చెందేవిదంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన రాఘవేందర్ గౌడ్, నరేశ్ లను శాలువాలతో సన్మానించి యూనియన్ బలోపేతానికి కృషిచేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్లూజేఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి నరేశ్, ఉపాధ్యక్షులు ఆలుగొండ శ్రీనువాసులు, వెంకటయ్య, సభ్యులు వహీద్, రామకృష్ణ, నరేందర్, రమేశ్, అనంద్ తదితరలు పాల్గొన్నారు.



నూతన అధ్యక్ష కార్యదర్శులను సన్మానిస్తున్న సభ్యులు

# నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

**– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 02): ఆపద సమయాల్లో నిరుపేదలకు ఎల్లవేళలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గుండు కేశవులు కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే 2 లక్షల 50 వేల ఎల్ఓసీ చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన కేశవులు గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో భాధపడుతున్నాడు. ఇటీవల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేక మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి జగదీశ్వర్ సహాయంతో ఎమ్మెల్యే సహాయం కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుంచి 2 లక్షల 50 వేలు ఎల్ఓసీ మంజూరు చేయించి చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. చెక్కు అందుకున్న లబ్దిదారు కుటుంబసభ్యులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్‌లు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 02): ఐటి శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీధర్ బాబును మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలి మేటి అమరేందర్ రెడ్డి.

# నేడు 15మంది బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాడ్గుల మండలానికి చెందిన 15మందికి ఎమ్మెల్యే కసిరెడ్డి చేతులమీదుగా చెక్కులు అందజేయబడతాయి : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 02): అనారోగ్యం బారినపడి అత్యవసర సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15మంది నిరుపేదలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులు మంజూరైనట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి ఎమెమల్యే క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్నం 1గంటలకు నిర్వహించే కార్యక్రమంలో 15మంది బాధితులకు ఎమ్మెల్యే కసిరెడ్డి చేతులమీదుగా ప్రభుత్వం మంజూరుచేసిన వైద్య ఖర్చుల చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈమేరకు మండలంలోని వివిధ గ్రామాల బాధితులకు చెందిన వివరాలను బుధవారం ఏఎంసి మాజీ చైర్మన్ వివరిస్తూ మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన సిరుసవాడ లక్ష్మయ్య, సిరుసవాడ తిరుపతయ్య, అవురుపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్. వెంకటేష్, , కిన్నెర శివరాజ్, మాడ్గులకు చెందిన వరికుప్పల అనిల్‌కుమార్, సిద్దగోని శంకరయ్య, ఎర్కలి లోకేష్, బ్రాహ్మణపల్లికి చెందిన నారకట్ల జంగమ్మ, చంద్రాయన్‌పల్లికి చెందిన కె. అల్వాల్‌రెడ్డి, ఇర్విన్‌కు చెందిన కదారి జంగయ్య, జె. దశరథ, పెద్ద మాడ్గులకు చెందిన జల్లెల శ్రీను, నాగిల్లకు చెందిన బి. సుజాత, నర్సంపల్లికి చెందిన నేనావత్ నీల, బావోజీతాండకు చెందిన నేనావత్ గణపతిలకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా అందజేయడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు , బాధిత కుటుంబీకులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 02)కార్మిక మరియు మైనింగ్ శాఖా మంత్రి వివేక వెంకట స్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిన నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ , గుడిసెల నవీన్, తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీం, జై సంవిధాన్ విజయవంతం చేయాలి

**–హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 2) : ఈనెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ బొంతు రాంమోహ్మన్, నారాయణపేట్ ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, చేవెళ్ల కాలె యాదయ్యులు అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ కన్వెన్షన్ హాల్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో రాజాయంగం అమలుల్లోకి వచ్చి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజల్లో రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టినట్లుతెలిపారు. గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలకు తెల్పల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలు చేపట్టిందన్నారు. జూలై4న జరిగే సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతున్నారని తెలిపారు. పార్లమెంట్ పరిధి నుంచి కార్యకర్తలను, నాయకులను, అంబేద్కర్, గాంధీ అభిమానులను పెద్ద ఎత్తున్న తరలించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్



మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, నాయకులు కృష్ణారెడ్డి, రవీందర్, గిరిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# చిన్న స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం

**తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి**



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 02):** చిన్న స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం కల్పించడం జరుగుతుందని తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి తెలిపారు. వికారాబాద్ కలెక్టరేట్ లోని పరిశ్రమల శాఖ కార్యాలయంలో జనరల్ మేనేజర్ మహేశ్వర్ అధ్యక్షతన బుధవారం ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పై వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య , పశుసంవర్ధక శాఖల అధికారులు ఇతర సంబ ంధిత శాఖల అధికారులకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం యొక్క ప్రాముఖ్యతను, ప్రభుత్వ మద్దతు గురించి సమగ్ర సమాచారమును అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫుడ్ ప్రాసెసింగ్, రైతుల ఆదాయ వృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ వృద్ధి తదితర అంశాలపై ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం, సాంకేతిక మద్దతు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, లేబెలింగ్, మార్కెటింగ్ లింకేజెస్, రుణాల సదుపాయాలు వంటి అంశాల ను ప్రభుత్వం కల్పించడం జరుగుతుంద న్నారు. పథకంలో భాగంగా వ్యక్తిగత యూనిట్లకు 35% రాయితీ, గరిష్ఠంగా 10 లక్షల వరకు సబ్సిడీ ఇవ్వ డం జరుగుతుందని ఆయన తెలిపారు. సమూహ ప్రాజెక్టులకు (ఎఫ్పిఓలు, స్వయం సహాయక సంఘాలు, ప్రొడ్యూసర్ గ్రూపులకు) గరిష్ఠంగా 3 కోట్ల వరకు రాయితీ పొందవచ్చని ఆయన వివరించారు. వ్యవసాయ, హార్టికల్చర్, పశుసం వర్ధక, మత్స్య ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువవృద్ధి, బ్రాండింగ్, మార్కెటింగ్, రుణ మద్దతు తదితర అంశాల్లో ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయపడు తుందని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, జిల్లాలో మరింత మంది లబ్ధిదారులు ఈ పథకం ప్రయోజనాలను పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా పరిశ్రమల కేంద్రాన్ని 8121009155 ద్వారా సంప్రదించా లని ఆయన సూచించారు. ఈ అవగాహన సదస్సులో వ్యవసాయ, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైజ్డ్ బెడ్ పద్ధతిలో పసుపు సాగు

**తక్కువ నీటితో అధిక దిగుబడి ▸▸ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి, ఎం.ఆ.సత్తార్**



డ్రిప్ ద్వారా పసుపు పెడుతున్న దృశ్యం



జిల్లా అధికారి సత్తర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 02):** వికారాబాద్ జిల్లాలో పసుపు సాగు వ్యవసాయంలో నూతన మార్గాలు సృష్టిస్తోంది. రైతులు సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా ఇప్పుడు రైజ్డ్ బెడ్ పద్ధతిలో డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ ద్వారా పసుపు సాగు చేపడుతున్నారు. ఈ పద్ధతిలో నేలను మడత పెట్టి, తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించవచ్చు. నీటి వినియోగం గణనీయంగా తగ్గడంతోపాటు, తేమ నిలుపుదల, కలుపు మొక్కల నియంత్రణ సాధ్యమవుతోంది. ఈ పద్ధతిలో సాగుచేసే లాభాలు:నీటి వినియోగం 40-50% వరకు తగ్గిస్తుందినాణ్యమైన దిగుబడి సాధనకార్మిక వ్యయాన్ని తగ్గిస్తుందిక్రిమి, తెగుళ్ల ప్రభావం తక్కువగా ఉంటుందిభూసారాన్ని మెరుగు పరుస్తుందిరైతులకు ప్రోత్సాహంగా ప్రతి ఎకరాకు 16,000/- సబ్సిడీ ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకానికి దరఖాస్తు చేయాలంటే, రైతులు పట్టాదార్ పాస్‌బుక్ నకలు, ఆధార్ కార్డు నకలు, బ్యాంకు ఖాతా నకలు సమర్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా, సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారితో పంట బుకింగ్ చేయడం తప్పనిసరి. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి, ఎం.ఆ.సత్తార్ మాట్లాడుతూ... రైతులు ఆధునిక పద్ధతులను స్వీకరిస్తే దిగుబడి పెరుగుతుందని, మార్కెట్లో నాణ్యమైన పసుపు ధర పొందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి ఎకరాకు రూ. 16,000 సబ్సిడీని అందిస్తోంది. రైతులు అవసరమైన పత్రాలను సమర్పించి వెంటనే దరఖాస్తు చేయాలి అని ఆమె సూచించారు.

## మద్యపానం నిషేధించాలని ఆందోళన




మద్యపాన నిషేధంపై ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 01):** మద్యపానంతో గ్రామంలో చాలామంది అనారోగ్యానికి గురవుతున్నారని మహిళా సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్లలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఎంతో మంది మద్యం కారణంగా.. అనారోగ్యాల పాలవుతున్నారని, బెల్ట్ షాపులను తొలగించి గ్రామంలో మద్యం సేవించడం మానేయాలంటూ డిమాండ్ చేశారు. బెల్ట్ షాప్‌ల వారికి వెంటనే బంద్ చేయాలని శాంతియుతంగా తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి, స్థానిక ఎస్సై, ఎక్సైజ్ శాఖ, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించామన్నారు. అధికారుల సైతం వెంటనే గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణ మానిపించకపోతే ప్రభుత్వ కార్యాలయం ముందు రోడ్డుపై ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో మద్యం అమ్మినట్లయితే జరిమానాలు విదించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువజన సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం...



**మేడిపల్లి మేజర్ న్యూస్ జులై 02**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ నగర పరిధిలోని 6వ డివిజన్లో గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రూ 15.00 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా డివిజన్ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారని, అభివృద్ధి పట్ల చూపిన నిబద్ధతకు కృతజ్ఞతలు తెలుపుతూ, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డితో పాటు మాజీ కార్పొరేటర్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జిలాని పాషా, కాంట్రాక్టర్ ఇర్షాద్ ఖాన్, రాజశేఖర్, వంగూరి జంగయ్య, బాషా,సాయిరాం, సంగు రాజు,సురేష్, ఇబ్రహీం, సలీం,గౌస్, బిక్షపతి, తాహెర్, చారి,నరేష్, ఖాసీం, రామకృష్ణ, రమణ బాబు,అలవాల కృష్ణ,రంగయ్య, కొత్త యాదయ్య, అలవాల బాలయ్య, రాజు, బి.యాదగిరి, బిజిలి కృష్ణ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన డిపిఓ జయసుధ



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జులై 02):** చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రోజు జిల్లా పంచాయతీ అధికారి జయసుధ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో రికార్డులను పరిశీలించి తదనంతరం పారిశుధ్యం మరియు ప్రకృతి పచ్చదనంపై నిర్లక్ష్యం వహించ రాదని మండల పరిషత్ అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమలింగం, ఎం పీఓ రాజిరెడ్డి, గ్రామపంచాయతీ అధికారులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పీర్జాదిగూడలో 20న బోనాలు...



పీర్జాదిగూడలో బోనాల ఉత్సవాలపై గ్రామపెద్ద సమావేశం

**మేడిపల్లి మేజర్ న్యూస్ జులై 02:** బోనాల ఉత్సవాలను ఈ నెల 20న నిర్వహించెందుకు పీర్జాదిగూడ శ్రీపోచమ్మ ఆలయంలో బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలని తీర్మాణించారు. ఈనెల 20 వ తేది ఆషాడమాసం చివరి ఆదివారం రోజున బోనాల పండుగ జరుపుకోవాలని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ అల్వాల సరిత గౌడ్.మాడుగుల చంద్రకళ, కుర్ర శాలినీ శ్రీకాంత్ గౌడ్, కొల్తూరి మహేష్. గ్రామపెద్దలు క్రిష్ణ,బృందాకర్ బాలక్రిష్ణ.జలెందర్ బండిశ్రీరాములు,చెరుకు మహేష్ గౌడ్. జున్న గౌడ్,పరమేష్,కుమార్, కుర్ర అంజయ్య.బడుగు రెడ్డి.బండి శ్రీనివాస్ జగదీష్,హరిబాబు, మురళి, యాదగిరి, అశోక్,బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం...



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 02):**
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, పరిగి బ్లాక్ టూ అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ల్యాగల చిన్న హన్మయ్య అకాల మరణం చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల కోసం డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి 2వేల ఐదు వందల రూపాయలు, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ 5వేల రూపాయలు తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ అంజిలయ్య, ప్రధాన కార్యదర్శి గోపాల్, కొండయ్య, మాజీ సర్పంచ్ రాములు,బాబు, శ్రీను,రాములు, కోఆర్డినేటర్ కొమ్ము. శ్రీనివాస్,పుర్ర.బాబు,దొమ్మ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



**మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 02) :ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్ అన్నారు.బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు సమ్మె కరపత్రాలు అందజేశారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి కి సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్, అసోసియేషన్ ల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపుమేరకు ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 24 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందన్నారు.కార్మికుల సమిష్టి భేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని, ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలు కార్మికులు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ ల అమలును తక్షణమే రద్దు చేయాలని, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి మున్సిపాలిటీలను బలోపేతం చేయాలని తెలిపారు.మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులందరిని వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం 26000 రూపాయలు గా నిర్ణయించాలన్నారు. మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలన్నారు. కార్మికులు వివిధ కారణాల రీత్యా మరణిస్తే దహన ఖర్చులకు 30 వేల రూపాయలు కేటాయించాలని, ఎక్స్ గ్రేషియా 5 లక్షలు ఇచ్చి వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ఇ. మహేష్, ఏ. రవి, ఎం సుధాకర్, ఎన్. వెంకటేష్, సిహెచ్ అంజయ్య, జె. సరిత, ఎస్ నరేష్, కె. మంజుల తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కాంగ్రెస్ ప్రజా పాలనలో



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:2): బుదవారం నాడు స్థానిక రైతు వేదిక లో రైతులకు ఉచితంగా కందులు, జొన్నలు విత్తనాలను పంపిణీ చేసినట్టు ఏ ఒ. రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. ఏ ఒ. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొన్ని రకాల విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఈ మండలానికి కందులు, జొన్నలు పంపినారు అని ఆయన తెలిపారు. ఈ వానాకాలం పంట సాగు నిమిత్తం పి. అర్. జి. 176. అనే రకం కందులు, సి. ఎస్. వి 41. అనే రకం జొన్నలు ఈ రోజు పంపిణీ చేస్తున్నామని ఏ ఒ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ మండలానికి కందులు 300. బస్తాలు, 100. బస్తాలు జొన్నలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ విత్తనాలు రైతు పాసు పుస్తకాలు జిరాక్స్ లు తీసుకుని రావాలని ఆయన కోరారు అనంతరం రాజు మాట్లాడుతూ రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల మేలు కోరి రైతులకు ఈ నాడు ఉచిత విత్తనాలను పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. మన మండలంలోని పలు గ్రామాల్లో నీ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన తెలిపారు. సకాలములో రాష్ట్ర ప్రభుత్వ ము రైతులకు ఉచిత విత్తనాలను సరఫరా చేసినందుకు సి ఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు. స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు మండల రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఈ ఓ స్వాతి. మండల మైనారిటీ సేల్ అద్యక్షులు హజ అర్ అలీ, బెక్క మ్ శశిధర్, పి. జగన్మో హన్ రెడ్డి. నాగేందర్ నాయక్. కోట గౌరయ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

# ఓ పాఠశాల భవనమా... నీవు ఎప్పుడు ప్రారంభోత్సవానికి నోచుకుంటావు...?

- నిర్మాణ దశలోనున్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన బిజెపి నేతలు
- బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 02):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులు నక్క నడకన కొనసాగుతున్నాయని పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన భారతీయ జనతా పార్టీ బడంగ్ పేట్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి పలువురు నాయకులు సందర్శించారు. బుధవారం నాడు పాఠశాల నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై ప్రత్యేకమైన దృష్టి సారించామని, గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా పూర్తి కాలేదని విద్యార్థులు వర్షంలో తడుస్తూ పరీక్షలు రాయవలసిన దుస్థితి బడంగ్ పేట్ కార్పొరేషన్ ప్రభుత్వ పాఠశాలలో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజుల క్రితం విద్యా కమిషన్ మెంబర్ పరిశీలించి వెళ్లిన నిర్మాణంలో పనులు ఎలాంటి పురోగతి లేదని పాఠశాల ప్రారంభోత్సవం కంటే ముందే నిర్మాణం పూర్తి కావాల్సిన భవనం ఇంకా పూర్తి కాలేదని మండిపడ్డారు. ప్రభుత్వంలో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారనీ, విమర్శలు గుప్పించారు. మేయర్ గా ఉన్నప్పుడు పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆలోచన మాజీ మేయర్ కు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ విషయమై దృష్టి సారించాలని నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చరవ తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించిన భవనం మధ్యలోనే ఆగిపోయిందని ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. నెల రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి కాకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేర్పడతామని పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రిశేట్టి సైదులు, జి. మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4న బూత్‌లెవెల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం

**- నందిగామ తహసీల్దార్ రాజేశ్వర్**



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 02): భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నందిగామ మండలంలోని అన్ని బూత్ స్థాయి అధికారులకు ఈనెల 4న శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాజేశ్వర్ తెలిపారు. నందిగామ రైతువేదికలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు కొనసాగే శిక్షణా కార్యక్రమానికి మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ రాజేశ్వర్ బిఎల్‌ఓలకు శిక్షణా కార్యక్రమ వివరాలు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

## అత్తాపూర్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో చెట్ల పెంపకం పై విద్యార్థులకు అవగాహన కల్పించిన :ప్రిన్సిపాల్ వింధ్య




గండిపేట్ మేజర్ న్యూస్ (జులై 02) పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని అత్తాపూర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వింధ్య వెల్లడించారు. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో మంగళవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వింధ్య పాల్గొని పర్యావరణం గురించి మాట్లాడుతూ. చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను మరియు చెట్లను పెంచకపోవడం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు ఉదాహరణల ద్వారా వ అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ ఇంటి ఆవరణలో ఒక మొక్కను నాటడంతోపాటు. మీ పక్క వారు కూడా చెట్లను పెంచడంపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సి బ్యాచ్ ఇంచార్జ్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీ తండా గ్రామపంచాయతీనీ సందర్శించిన కేఎల్ఆర్, దేప భాస్కర్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (జూలై 02):మహేశ్వరం నియోజకవర్గం కెసి తండా గ్రామపంచాయతీ లోని మలబార్ గోల్డ్, డైమండ్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా నిర్మించానున్న మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విచ్చేస్తున్న సందర్భంగా, అక్కడి ఏర్పాట్లను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన మాజీ సర్పంచులు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 2) : చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశంను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో దామరిగిద్ద మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కేసారం మాజీ సర్పంచ్ రమేష్‌గౌడ్, మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, ఊరెళ్ల మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయాలని కోరారు. మున్సిపల్ అభివృద్ధికి సహకారం అందిస్తామని సూచించారు.

# సీగాచి పేలుడు వంటి ఘటనలతోనైనా అధికారులు అలసత్వం వీడాలి

### - సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 2):**
సంగారెడ్డి జిల్లా పాశమైలారం సీగాచి పరిశ్రమలో జరిగిన పేలుడులో 19 మంది కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఇటువంటి దుర్ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగు వేయాలని బుధవారం సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. మునుపటి బీఆర్ఎస్ పాలనలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో జరిగిన అనేక ప్రమాదాల్లో కార్మికులు మృతిచెందినప్పటికీ, మంత్రులు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారని, సంఘటన స్థలాన్ని సందర్శించకపోవడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించకపోవడం నిర్లక్ష్యంగా ఉందన్నారు. అయితే నేటి ప్రభుత్వంలో సీఎం, మంత్రులు ఘటన స్థలాన్ని సందర్శించడం, కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం పాజిటివ్ అభివృద్ధిగా అభివర్ణించారు. అయితే పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణ అవసర మని, నిబంధనలు అతిక్రమించే పరిశ్రమలపై కఠిన చట్టాలతో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా జీడిమెట్ల, గాంధీనగర్, బాలానగర్ పారిశ్రామిక వాడల్లో అనుమతుల్లేకుండానే కెమికల్ నిల్వలు కొనసాగుతున్నాయని తెలిపారు. నైపుణ్యం లేని కార్మికులను తక్కువ జీతాలకు నియమించడం, కార్మికుల వివరాలను ప్రభుత్వానికి ఇవ్వకపోవడం వంటి వ్యవహారాలు ఎదురవుతున్నా యని తెలిపారు. ఇలాంటి పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీగా పరిశ్రమల లోపాలను అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నామని ఉమా మహేష్ తెలిపారు.

# ఖర్గే సభను విజయవంతం చేయండి

### : తోటకూర వజ్రేష్ యాదవ్

### బోడుప్పల్‌లో సమన్వయ సమ్మేళనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, జూలై 2):**
జూలై 4న ఎల్బీ స్టేడియంలో జరుగనున్న "జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్" బహిరంగ సభను ఘనంగా విజయవంతం చేయాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం ఈ సభలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం బోడుప్పల్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, నియమిత ఇంఛార్జిలు శశికళ యాదవ్ రెడ్డి, మిథున్ రెడ్డి, గజ్జల కాంతం తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ... "దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేస్తున్న మల్లికార్జున ఖర్గే గారి నాయకత్వం గర్వకారణం. ఈ సభలో నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొనాలి. ప్రతి గ్రామం నుంచి కనీసం 200 మంది హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి," అని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు బ్లాక్, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులకు, మాజీ మేయర్లకు, చైర్మన్లకు దిశానిర్దేశం చేశారు. ప్రచారంలో తక్కువతనంగా ఉండకూడదని, ప్రతి కార్యకర్త కార్యాచరణ పట్ల చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మాజీ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, శాంతి కోటేష్, మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, మాజీ కార్పొరేటర్ సుమన్ నాయక్, జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్, బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, భీమిడి జైపాల్ రెడ్డి, సాయిపేట శ్రీనివాస్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మామిడ్ల ముత్యాలు యాదవ్, తుంగతుర్తి రవి, ముప్పా రామరావు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దర్గా దయాకర్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లో పాల్గొన్న నియోజక వర్గ పార్టీ నేతలు..

# పేదల అభ్యున్నతికి బిజెపి ప్రభుత్వం కృషి..

### ▸▸ అల్లాపూర్‌లో తాగునీటికి ఇబ్బంది లేకుండా ఎంపి నిధులతో బోర్ ▸▸ బిజెపి కుల్కచర్ల మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 02):
పేదల అభ్యున్నతికి భారతీయ జనతా పార్టీ లక్ష్యమని కుల్కచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ పంచాయతీలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని స్థానిక బిజెపి నేతలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు దృష్టికి తీసుకు రావడంతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపి నిధుల ద్వారా బోర్ వేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో బిజెపి గెలుపునకు అవకాశాలు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో అధికారం ఉంటే కేంద్ర ప్రభుత్వం సహకారంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సందని బిచ్చన్న, మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్, పేరుమీదే వెంకటేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేష్, గాదె మల్లేష్, వెంకటయ్య,వడ్డె మల్లేష్, ప్రశాంత్, శివ, బూత్ అధ్యక్షుడు సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి రోడ్డుకు మరమ్మతులు చేయించిన మోత్కూర్ వెంకటేష్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 02):**
వర్షాలతో చిద్రమైపోయిన రోడ్డుతో పాదాచారులు వాహనదారులు అనునిత్యం పడుతున్న ఇబ్బందులను చూడలేక మానవతా దృకృథంతో స్పందించిన కుల్కచర్ల మాజీ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్, మానవత్వంతో మట్టి రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు వెళ్లే దారిలో మట్టి రోడ్డు పూర్తిగా చిద్రమవడంతో, ప్రజల ఇబ్బందులు చూడలేక, మాజీ వార్డ్ మెంబర్ మోత్కూర్ వెంకటేష్, పెర్కంపల్లి బాలయ్య ఆధ్వర్యంలో, బుధవారం రోజు మట్టి రోడ్డుకు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ సందర్భాన్ని చూసిన పలువురు వెంకటేష్‌ను, అభినందించారు. ఈ సందర్భంలో శ్రీనివాస్ రెడ్డి, చెంద్రయ్య, అల్లం వెంకటేష్, చాకలి బాలురాజ్, హనుమంతు, సోమ్లా, తదితరులు ఉన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

### బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూలై 02):
నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామానికి చెందిన లేగల చిన్న హన్మయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గజ్జి బాలరాజ్, గజ్జి చిన్న, గజ్జి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం



ప్రొసిడింగ్‌లు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 2):** పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం అవుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు బుధవారం ప్రొసిడింగ్‌లు అందించారు. అనంతరం ఇంటి నిర్మాణాలకు భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూర్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, నాయకులు జె.నరేందర్, అంజిలప్ప, జి.మహేశ్, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

### దమ్మాయిగూడ మున్సిపాలిటీలో...

# విస్తృతంగా 100 రోజుల కార్యాచరణ




**కీసర,మేజర్ న్యూస్ (జూలై 2):**
100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం దమ్మాయి గూడ మున్సిపాలిటీలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి, అవగాహన చర్యలు చేపట్టారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ఇంటింటికీ అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త వేరు చేయాల్సిన అవసరం పై ప్రజలలో చైతన్యం పెంపునకు ప్రచారం నిర్వహించారు. వీధి కుక్కలపై ఏబీసీ క్యాంపెయిన్ చేపట్టారు. పెంపుడు కుక్కల నియంత్రణపై సూచనలు ఇచ్చారు. నివాస ట్రేడ్ లైసెన్సులను వాణిజ్య రకంగా మార్చుకునే విధానంపై సలహాలు ఇచ్చారు. ఎస్ హెచ్ జీ సర్వే, ధృవీకరణ చేపట్టారు. వీధి వ్యాపారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.భువన్ సర్వే, బర్తన్ బ్యాంక్ వాడకం పై ప్రచారం, డ్రైన్లలో చెత్త, మట్టి తొలగింపు, రోడ్ల పక్కన ముల్లు మొక్కల తొలగింపు, గుంతలు పూడ్చడం, ఇళ్లకు విత్తనాల పంపిణీ, ప్రజా మరుగుదొడ్ల పరిశీలన వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమాలను కమిషనర్ వెంకట్ రెడ్డి సమీక్షించి, కార్యాలయ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు.

# అక్రమంగా తరలిస్తున్న గంధం చెక్కలు స్వాధీనం

- వీటి విలువ రూ.30లక్షల నుంచి రూ.35లక్షలు
- ముగ్గురు వ్యక్తులు రిమాండ్, ఇద్దరు పరారీ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ

**చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 2) :** అక్రమంగా గంధం చెక్కలను తరలిస్తున్న డీసీఎం (ఐచర్ ప్రో) వాహనాన్ని చేవెళ్ల పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరు ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ కిషన్ వెల్లడించారు. మహారాష్ట్ర సంగ్లీ జిల్లా ఉన్వాడి గ్రామానికి చెందిన విజయ్ హన్మంత్ మానే సుగంధద్రవ్యాలు (తెల్ల గంధం) పండించాడు. గంధం చెక్కలను అమ్మేందుకు షాబాద్ మండలం నాగర్‌గూడ సమీపంలోని ఆంధ్రా పెర్ఫ్యూమ్స్ (సుగంధ ద్రవ్యాలు) కంపెనీతో ఒప్పందం చేసుకున్నాడు. మహారాష్ట్ర నుంచి గంధం చెక్కలతో బయలుదేరిన ఐచర్ ప్రో(ఎంహెచ్ 25ఏజే3689) వాహనంలో టన్ను తెల్లగంధం చెక్కలు తరలిస్తున్నట్లు పక్క సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ సీఐ సంజయ్‌కుమార్, ఎస్ఐ సతీష్, ఆటవీశాఖ ఎస్ఐ రవికుమార్, చేవెళ్ల సీఐ భూపాల్ బృందం బస్తేపూర్ స్టేజీ సమీపంలో వాహనాల తనిఖీలో ఐచర్ ప్రో వాహనాన్ని ఆపి తనిఖీ చేస్తుండగా వెనుకబాగం ఖాళీగా కనిపించింది. డ్రైవర్‌తోపాటు మరో ఇద్దరు వ్యక్తులు చెప్పే మాటాల్లో అనుమానం రావడంతో వాహవాన్ని మరోసారి పరిశీలించడంతో వాసన ఆధారంగా తెల్ల గంధం చెక్కలు తరలిస్తున్నట్లు తెలుసుకున్నారు. వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయగా డ్రైవర్ క్యాబిన్ వెనుకాభాగంలో డోర్ ఉన్నట్లు గుర్తించారు. డోర్ తెరిచి చూడగా నలుపు, తెలుపు, పసుపు రంగుల్లో ఫర్టిలైజర్ బ్యాగుల్లో తెల్ల చందనపు చెక్కలను గుర్తించారు. సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించగా తెల్ల చందనంగా నిర్ధారించారు. అక్రమంగా గంధం చెక్కలను తరలిస్తున్న అబ్దుల్ అజీజ్, వ్యవసాయదారుడు విజయ్‌హన్మంత్ మానె, ఫ్యాక్టరీ సూపర్‌వైజర్, కెవిపి షుహైబ్ అదుపులోకి తీసుకోగా ఫ్యాక్టరీ మేనేజర్ అబ్దుల్లా కున్హి, ఆంధ్రా ఫెర్ఫ్యూమ్ మేనేజర్ సదిక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గంధం చెక్కల విలువ సుమారు రూ. 30లక్షల నుంచి రూ. 35లక్షల వరకు ఉంటుందని ఏసీపీ తెలిపారు. గంధం చెక్కల క్రయవిక్రయాలు చేయాలంటే ట్రేడ్ లైసెన్స్‌తో పాటు అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అనుమతి తప్పక ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆదాయన్ని ఎగొట్టేందుకు అక్రమ రవాణా చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. కేసు చాకచక్యంగా చేధించిన మాదాపూర్ సీఐ సంజయ్‌కుమార్, ఎస్సై సతీష్, చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.



వాహనంలో గంధం చెక్కలు

# శ్రీరామ్ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక...



**మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 2):** మణికొండ మున్సిపల్‌లోని శ్రీరామ్ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీ నూతన కార్యవర్గం 2025 నుండి 27వరకు శ్రీరామ్ నగర్ కాలనీ కమ్యూనిటి హాల్‌లో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రసిడెంట్‌గా సూర్యనారాయణరెడ్డి, వైస్ ప్రసిడెంట్స్‌గా శివరామక్రిష్ణ, నవీన్, రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ పి.సూజాత, ఈసి. మెంబర్ ఆర్. ఆనంద్‌బాబు తో పాటు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తొడ్పడుతామని అన్నారు.

# జర్నలిస్టు రాజేశ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



రాజేశ్ తండ్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 02):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా అందరి అభిమానాన్ని చూరగొన్న మంచి మనిషి దివంగత నూలి నర్సింగరావు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. బుధవారం షాద్‌నగర్ లోని మీడియా జర్నలిస్టు రాజేశ్ తండ్రి నూలి నర్సింగ రావు దశదినకర్మ స్థానిక రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాజేశ్ కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే విదంగా జర్నలిస్టు కేపి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ నూలి నర్సింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి, లింగారెడ్డిగూడ అశోక్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూముకుంట పురపాలక సంఘం కమిషనర్‌గా ఎం.ఎన్.ఆర్ జ్యోతి బాధ్యతలు స్వీకరణ



కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంఎన్‌ఆర్ జ్యోతి

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై02):** తూముకుంట పురపాలక సంఘం కమిషనర్‌గా ఎం. ఎన్. ఆర్. జ్యోతి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టా రు. సాధారణ బదిలీపై వచ్చిన కమిషనర్‌కు పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... స్థానిక అధికారులు సిబ్బంది సహకా రంతో పురపాలక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లు చేతికొచ్చిన వేళ...

### హర్షం వ్యక్తం చేసిన ఫిర్యాదు దారులు



బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేస్తున్న సీఐ శ్రీనాథ్

**శామీర్ పేట,మేజర్ న్యూస్,(జూలై 02):** శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొత్తం 23 మొబైల్ దారులు ఫిర్యాదు చేయగా అందులో 15 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బుధవారం సీఐ శ్రీనాథ్, డిఐ రాజు ఆధ్వర్యంలో ఫిర్యాదుదారులకు అప్ప గించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనాథ్ మాట్లాడుతూ.,.. ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న లేక దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్సై సోమిరెడ్డి, పోలీస్ సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ భూముల వివాదంపై కలెక్టర్ దృష్టికి బీజేపీ నేతలు

### మేడ్చల్ కలెక్టర్ మను చౌదరీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూలై 2):** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా నూతన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోడుప్పల్ పరిధిలోని పట్టా భూములను వక్ఫ్ భూములుగా పేర్కొంటూ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వందలాది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రెగ్యులరైజేషన్ ప్రక్రియ ద్వారా ప్రజలకు పట్టాలు జారీచేసిన భూములను ఇప్పుడు వక్ఫ్ బోర్డు హక్కులుగా చూపించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. భూములపై ప్రజలు ఇళ్లు నిర్మించుకొని దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా, తాజాగా వక్ఫ్ ప్రకటనల వల్ల రిజిస్ట్రీలు నిలిపివేయబడటం, సేవలు నిలిచిపోవడం, రుణాల సదుపాయం లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఇది ప్రజా జీవనాన్ని ప్రభావితం చేస్తున్నదని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటానని, సంబంధిత అధికారుల నివేదికల ఆధారంగా విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ మను చౌదరీ హామీ ఇచ్చారు.



మేడ్చల్ కలెక్టర్ మను చౌదరీని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఏఐవైఎఫ్ చలో అమెరికా కన్సొలేట్ ముట్టడి భగ్నం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలను ట్రంప్ కు తాకట్టు పెట్టిన మోడీ విధానాలు నశించాలని, అమెరికా చేతిలో తొత్తుగా మారిన నరేంద్రమోదీ అని, భారతీయులపై అమెరికా దుర్మార్గ చర్యలు ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఛలో అమెరికా రాయబార కార్యాలయ(అమెరికన్ కాన్సులేట్) ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి ర్యాలీగా వెళ్లిన నేతలను,ర్యాలీని అడ్డుకుని తోపులాటలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మోడీ, ట్రంప్ వేషధారణలతో , నల్ల చొక్కాలను ధరించి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ.. దివాళా కోరు ఉగ్రవాద ప్రేరేపిత దేశం పాకిస్తాన్ కు అమెరికా రెడ్ కార్పెట్ వేస్తూ తన సామ్రాజ్యవాద విష పోకడలను అనుసరిస్తుందని ధ్వజమెత్తారు. ఔర్ ఏక్ బార్ ట్రంప్ సర్కార్ అంటూ

- అమెరికా చేతిలో తొత్తుగా మారిన నరేంద్రమోదీ
- మోడీ విధానాలపై పోరాడుదాం
- విద్యార్థి నేతలను అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు

అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మోడీ ట్రంప్ గెలుపు కోసం భారతీయులతో మీటింగ్ ఏర్పాటు చేసి ట్రంప్ ను గెలిపించాలని మోడీ కోరడం సిగ్గు చేటు అన్నారు. అనంతరం ఎన్నికల్లో గెలిచిన ట్రంప్ భారతీయులపై తన కర్కషాన్ని ప్రదర్శించాడన్నారు.ఇటీవల కాలంలో జరిగిన భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ నిసిగ్గుగా మీడియాకు చెప్పినా, మోడీ ఖండించలేదన్నారు. వాస్తవానికి అమెరికాలోని వైట్ హౌస్ లో ట్రంప్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ను ఆహ్వానించిన సందర్భంలోనే , మన దేశ ప్రధానమంత్రి మోడీ ను ఆహ్వానించడం, మన ప్రధాని హాజరవ్వడం చూస్తే ట్రంప్ 140కోట్ల ప్రజలను అవమానించడమేనని వారు ధ్వజమెత్తారు. ఐ లవ్ పాకిస్తాన్ అంటూ ట్రంప్ పలుమార్లు అన్నాడని, వ్యాపార దృక్పథంతో మాత్రమే ట్రంప్ ఆలోచిస్తునాడే తప్ప, భారత్ తో స్నేహ సంబంధం పచ్చి మోసం,దగా అని అన్నారు. ఇటీవల పాకిస్తాన్కు ప్రపంచ బ్యాంకు నుండి 15వేల కోట్లు రుణాలు ఇప్పించింది ట్రంప్ కాదా? ట్రంప్ భారత్ కు చేస్తున్న దుర్మార్గాలను నరేంద్ర మోదీ ఖండించకుండా, 140కోట్ల ప్రజల సార్వభౌమత్వాన్ని, సమగ్రతను తాకట్టు పెట్టొచ్చా? ఇప్పటికైనా సామ్రాజ్యవాద అమెరికా నీచ పోకడలను మోడీ వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సల్మాన్ బేగ్, ఎండీ. కుతుబ్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్,శేఖర్, కళ్యాణ్, నాగరాజు, మోసిన్ ఖాన్, మధుకర్, మధు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షేక్ సత్తార్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ సత్తార్ పుట్టినరోజు వేడుకలు కెపిహెచ్బి కాలనీ లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు, వివిధ సంఘాల నాయకులు, అసోసియేషన్ సభ్యులు, ఆత్మీయ మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీలకతీతంగా, మతాలకతీతంగా షేక్ సత్తార్ ను శాలువాలతో సత్కరించి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ షేక్ సత్తార్ మంచికి మారుపేరని, ఎవరు ఆపదల్లో వున్నా నేనున్నానంటూ వెంటనే వచ్చి వారిని ఆదుకుంటారని అన్నారు. అందరితో కలిసి మెలిసి ఆప్యాయతో ఆత్మీయంగా ఉంటూ ప్రజలకు సేవ చేసే స్వభావం కలిగిన వారని కొనియాడారు.

## పద్మ అవార్డుల గ్రహీత డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతదేశంలో మూడు పద్మ అవార్డులను అందుకున్న తొలి వైద్యుడుగా డాక్టర్ దువ్వూరి నాగేశ్వరరావు రెడ్డి గొప్ప వైద్య వేత్త అని అని పలువురు వక్తలు అభివర్ణించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నార్త్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఐదవ ఐఎంఏ తెలంగాణ స్టేట్ కన్ హ2025 కార్యక్రమంలో భాగంగా ప్రపంచ గ్యాస్ట్రో ఎంటరాలజీ గురు, ఏఐజి చైర్మన్ డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్ రెడ్డికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎయిమ్స్ న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ రణదీప్ గులేరియా గౌరవ అతిథిగా పాల్గొని వాయు కాలుష్యం, వన్ హెల్ త్ అనే అంశంపై ప్రసంగించారు. వాతావరణ కాలుష్యం మనుషులపైనే కాదు జంతువులు, మొక్కలు, ఆహార వ్యవస్థల పైన కలిగించే ప్రభావాన్ని ఆయన వివరించారు. వన్ హెల్త్ ఎన్విరాన్మెంట్ అండ్ వన్ హెల్త్ అనేవి కలిపిన పరిసరాల జీవవైవిధ్య ఆలోచనలను ఆయన ఉద్ఘాటించారు. ఐ ఎం ఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తన వైద్య ప్రయాణంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి సురేంద్రనాథ్ డాక్టర్ జి ఆర్ గణేష్ రావు డాక్టర్ బి సాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేమస్ అవ్వడానికి హత్య

### రౌడీ షీటర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత నెల 29వ తేదిన రౌడీషీటర్ సయ్యద్ షాహిద్ తోటి స్నేహితుడిని బెదిరిస్తూ అతడి చేతిలోనే హత్యకు గురయ్యాడు. ఈ హత్య కేసును చేదించిన కూకట్ పల్లి పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు. బుధవారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. బోరబండ పండిత్ నెహ్రూ నగర్ కు చెందిన సయ్యద్ షాహిద్ (26) రౌడీ షీటర్ చలామణి అవుతూ పలువురిని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తూ ఉండేవాడు. అతడి స్నేహితుడు సమీర్ ఖాన్ ఇంస్టాగ్రామ్ లో ఫేమస్ గా పనిచేస్తున్నాడు. ఇతడికి ఇరవై మూడు వేల మంది ఫాలోవర్స్ ఉండగా నెలకు కొంత ఆదాయం వస్తుంది. అయితే వచ్చిన ఆద్దాయంలో నెలకు 5000 రూపాయలు ఇవ్వాలని రౌడీషీటర్స్ సయ్యద్ షాహిద్ డిమాండ్ చేశాడు. ఇది మనసులో పెట్టుకొని ఎలాగైనా సయ్యద్ ను హత్య చేయాలని తన తోటి స్నేహితులైన హనక్ ఆలియాస్ మున్నా, ఎండి సాజిద్ తో కలసి గతల నెల రోజులుగా పథకం వేశారు. అతన్ని అంతముందిస్తే తాము కూడా స్థానిక రౌడీషీటర్లు గా స్థిరపడొచ్చు అని అనుకున్నారు. అయితే మరో స్నేహితుడు పవన్ పుట్టినరోజును ఆసరాగా చేసుకుని సయ్యద్ సాహిద్ తోపాటు మున్నా, సాజిద్, సమీర్ అందరు కలిసి దేవిస్తాన్ హెూమ్స్ వెనక భాగంలోని ఖాళీ ప్రదేశంలో మద్యం సేవించారు. మద్యం మత్తు లోకి జారుకున్నాక సాజిద్ బీర్ బాటిల్ తో గొంతుపై పొడిచి రాళ్లతో తలపై మోది హత్య చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో కూకట్ పల్లి ఏసీపి రవి కిరణ్ రెడ్డి, సిఐ రాజేష్, డిఐ వెంకటేశ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంతోష్ నగర్‌లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు : మేకల రాముయాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానని బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాము యాదవ్ హామీనిచ్చారు. నూతనంగా ఎన్నికైన సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సాయినగర్ లోని కార్పొరేటర్ సునీత యాదవ్ కార్యాలయంలో బీఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంతోష్ నగర్ కాలనీలో మంచినీటి సమస్య ఉందని, ఒక పవర్ బోరు మంజూరు చేయాలని, అదే విధంగా స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ, దుర్గమ్మ గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం - సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి



శ్రీకాంత్ రెడ్డిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జులై 02) :** పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల దేవాలయ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలసి పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆలయానికి తనవంతుగా రూ.3 లక్షల 24 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామ దేవతల ఆశీర్వాదాలు స్థానికులు, మున్సిపాలిటీ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బోదాను సురేష్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు దేవేందర్, నాయకులు ఉల్లెంగుల బలరాం, గోకారం అంజనేయులు గౌడ్, రమేష్ గౌడ్, నాగరాజు గౌడ్, ఆలయ నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు శివకుమార్ నాయక్, పరమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి చిన్నపాక సంజయ్ కుమార్, యూత్ అధ్యక్షుడు వరికుప్పల బాబురావు, ఆదర్శ యూత్ అధ్యక్షుడు శివ చౌదరి, ఆరవ వార్డు అధ్యక్షుడు హేండిగా మధు, పదవ వార్డు అధ్యక్షుడు యాది, నాయకులు అజయ్, అనిల్, శ్రీను, వినయ్, ప్రసాద్, కిరణ్, సురేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు..

## పచ్చదనం కోసం

# చిన్నారుల కృషి...

- కెనరా బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మొక్కల నాటింపు



చిన్నారులతో మొక్కలు నాటే కార్యక్రమంలో
లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూలై 2):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పర్యావరణ పరిరక్షణే భవిష్యత్‌కు మూలస్తంభమని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సీ. శివ ప్రసాద్ పేర్కొన్నారు. కెనరా బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం శామీర్‌పేట మండలంలోని సింగాయి పల్లి గ్రామంలో మొక్కల నాటింపు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు రకాల మొక్కలను నాటి పర్యావరణానికి పచ్చదనం చేకూర్చారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ రామిడి వెంకట్ రాంరెడ్డి, ఉపాధ్యాయుడు బి. మురళి, మాజీ కౌన్సిలర్ కె. సురేష్, బ్యాంక్ ఎల్‌బిఒ సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాల ఇంటర్వెల్ సమయంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు.పరిశుభ్రమైన వాతావరణం కోసం విద్యార్థుల నుంచే అవగాహన మొదలవ్వాలని, వారి ద్వారా సమాజంలో మార్పు కలగాలని శివ ప్రసాద్ ఆకాంక్షించారు.

# ప్రతి కాలనీలలో పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...అందెల

## భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 02): యావత్ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని బిజెపి కిసాన్ మోర్చా ఏపీ ఎంసీ కన్వీనర్ మాజీ ఎంపిటిసి సభ్యులు ఏనుగు రామిరెడ్డి నేతృతంలో వారి వ్యవసాయ క్షేత్రంలో కిషన్ సంవాద్ కార్యక్రమం భాగంగా అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... రోజురోజుకు ప్లాస్టిక్ వాడకం అధికం కావడంతో పర్యావరణంపై పెను ప్రభావం పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తమ వంతుగా చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తితో పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర్రే మల్లేష్ యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, రామోజీ అమితా శ్రీశైలం చారి, సహకార బ్యాంకు డైరెక్టర్ తోటా ప్రభాకర్ రెడ్డి, మాజీ సహకార బ్యాంకు డైరెక్టర్ ఏనుగు వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పాలు బాయ్, లక్ష్మణ్,గూడూరు శేఖర్ రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, మర్రి అంజిరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జి నిమ్మల రవికాంత్ గౌడ్, ఏనుగు జంగారెడ్డి, తోట అమరేందర్ రెడ్డి, ఏనుగు మోహన్ రెడ్డి, మంత్రి శ్రీధర్ ముదిరాజ్, బంగారు సుమన్, లాలం బాల నరసింహా యాదవ్, ఎడ్ల శ్రీశైలం ముదిరాజ్, భాస్కర్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా పంచాయతి అధికారి సురేష్ మోహన్

మహేశ్వరం,మేజర్న్యూస్(జూలై2): వర్షాలకారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టలని రంగారెడ్డి జిల్లా పంచాయితి అధికారి సురేష్ మోహన్ తెలిపారు.బుధవారం మండలంలోని మొహబ్బత్ నగర్ గ్రామ పంచాయతిని సందర్శించిచారు. గ్రామపంచాయతిలో ప్రాథమిక పాతశాలలో పారుశుద్ధం , గ్రామంలో మంజురి అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలని పంచాయతి కార్యదర్శిని ఆదేశించారు. ముఖ్యంగా పంచాయితీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామములో పారుశుద్ధ్య కార్యక్రమాలు జరిగేలా చూడాలని, చెత్తను సేకరించి అందులో తడిపొడి చెత్తను విడిగా చేసి కొంపోస్ట్ ను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు. వర్షాకాలము సందర్భంగా సీజనల్ వ్యాదులైన మలేరియా , డెంగి చికెన్ గున్యా తదితర వ్యాదులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ,ఫాగింగ్



చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్ , పంచాయతి కార్యదర్శి దుబ్బచర్ల సంబందిత పంచాయతీ కార్యదర్శి మైథిలి పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతతో... ప్రజా ఆరోగ్యం గురించి అవగాహన

## ★వీధి వీక్రతేల సాధారణ ఆసక్తి సమూహాల ఏర్పాటు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 02 ): 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి కాలనీలో పరిసరాల పరిశుభ్రత ప్రజా ఆరోగ్యం గురించి అవగాహన,వాణిజ్య వినియోగదారులకు వీధి విక్రతేల సాధారణ ఆసక్తి సమూహాల ఏర్పాటు కొరకు కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో, పరిశుభ్రత వ్యర్థాల విభజనపై అవగాహన మైకు ప్రకటన ఇంటింటికి అవగాహన ప్రచారాలు, కలర్ ట్యూన్లు, ఇంటి స్థాయిలో చెత్తను వేరు చేయడం కంపోస్టు ఉత్పత్తి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం బడంగపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ... టౌన్ ప్లానింగ్ అధికారి పోలీసులను సమస్యాత్మక వీధి వ్యాపారులు జరిగే చోట్ల గుర్తించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వీటిని గ్రీన్ జోన్లుగా మార్చుట కు ప్రణాళిక రూపొందించాలని కోరడం జరిగిందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ జాన్ కృపాకర్, డి ఈ వెంకన్న మీర్ పేట్ బాలాపూర్ పోలీసు అధికారులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, కే. మమత, నగేష్,శంకర్, మౌనిక, వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

# అపర్ణ జెనాన్ లేబర్ కాలనీలో పెయింటర్ హత్య కలకలం రేపింది

గండిపేట్, మేజర్ న్యూస్ (జూలై 02)నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడ ప్రాంతంలో అపర్ణా జెనాన్ లేబర్ కాలనీలో పెయింటర్ హత్య కలకలం రేపింది. నార్సింగి పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మంగళవారం ఉదయం సుమారు 08:06 నిమిషాల సమయంలో నర్సింగి పోలీస్ స్టేషన్కు పుప్పాలగూడ ప్రాంతంలోని అపర్ణా జెనాన్ లేబర్ కాలనీ లేబర్ కాలనీలో హత్య జరిగినట్లు సమాచారం అందింది.ఆ ప్రాంగణంలో ఆర్వో ప్లాంట్ ఆపరేటర్గా పనిచేస్తున్న సోను కుమార్ ఫోన్ ద్వారా ఒక వ్యక్తి రక్తపు మడుగులో మధ్య పడిపోయి ఉన్నాడని తెలియజేశారు. వెంటనే అపర్ణా జెనాన్ హెచ్ ఆర్ పదాల పవన్ కుమార్ 100 కు డయల్ చేసి ఫిర్యాదు చేశారని తెలిపారు. సమాచారం అందడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నామని వెల్లడించారు.ఉదయం. అదే సమయంలో పోలీస్ పాట్రోల్ బృందాలు కూడా అక్కడకు చేరుకున్నాయి అని.సంఘటన స్థలంలో పరిశీలించినప్పుడు రోషన్ హెలా, తండ్రి పేరు: శివ ప్రసాద్, వయస్సు: 43 సంవత్సరాలు. వృత్తి: పెయింటర్, మూలగ్రామం: ఆసన్సోల్, పశ్చిమ బెంగాల్, మృతదేహంగా గుర్తించామని వెల్లడించారు. అతని గొంతు భాగంలో బలమైన గాయం ఉండి. కత్తితో గాయపరచినట్లు అనుమానంగా ఉంది. ఇది స్పష్టంగా హత్యకేసుగా భావించబడుతోంది.ప్రాథమిక విచారణలో తెలిసినదేమిటంటే మృతుడు ఇటీవలే కాంట్రాక్టర్ మురళిధర్ ద్వారా రంజిత్ పండిత్ అనే వ్యక్తితో కలిసి పెయింటర్గా ఉద్యోగంలో చేరాడు. వీరిద్దరూ రూమ్ నంబర్ ఇ. 114లో కలిసి నివసిస్తున్నట్లు తెలిసింది అన్నారు.అయితే ప్రస్తుతం రంజిత్ పండిత్ పరారీలో ఉన్నాడు. సంఘటన తరువాత అతని గల్లంతు హత్యపై అనుమానాలను పెంచుతోంది తెలిపారు.ఈ సంఘటనపై సంబంధిత చట్ట ప్రకారంగా కేసు నమోదు చేయబడింది. పరారీలో ఉన్న వ్యక్తిని గుర్తించి పట్టుకునేందుకు పోలీస్ బృందాలు నియమించబడ్డాయి. క్లూస్ టీమ్ మరియు ఫింగర్ ప్రింట్ టీమ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి అవసరమైన ఆధారాలను సేకరించాయి.నిందితుడిని తక్షణమే పట్టుకుని మృతునికి న్యాయం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసు శాఖ తెలిపారు.



# ఆప్తులను కోల్పోయిన కుటుంబాలను ఆత్మీయ పలుకరింపు : మురళి కృష్ణ యాదవ్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(జూలై:2): మండల పరిధిలోని ఇంద్రా నగర్ గ్రామములో నీ మాజీ సర్పంచ్ పెద్ద కుమారుడు మృతి చెందారు . బుధవారం నాడు బి ఆర్ ఎస్ యువ నాయకులు వై. మురళి కృష్ణ యాదవ్, మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శిం చా రు. అనంతరం ఎల్కా గూడ, వీరన్న పెట్, పిర్జాపుర్, గాలి గూడ అయ గ్రామాలలో ఇటీవల తమ ఆప్తులను కోల్పోయిన కుటుంబాల కు నేనున్నానని ఆ కుటుంబాలలో ధైర్యాన్ని నింపి నేను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని బరోసా కల్పించారు. యువ నాయకులు వై. మురళి కృష్ణ యాదవ్ వారి వెంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, సింగిల్ విండో డైరెక్టర్ సాయబు గారి నారాయణ గౌడ్, మాజీ ఎం పి టి సి రాములు, మణయా, వై, రాంరెడ్డి, ఇంద్రా నగర్ అక్రమ్, కొండి యాదయ్య, ఇంద్రా నగర్ మాజీ సర్పంచ్ మహబూబ్ బీ, అజ్మీర్. బంగారు రామచంద్రయ్య. కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన మనోహరచారిని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వై. మురళి కృష్ణ యాదవ్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:2): మండల పరిధిలోని పద్మారము గ్రామానికి చెందిన అవుసుల మనోహర్ చారి పెన్నా సిమెంట్స్ కంపనిలో మొన్న పదవీవిరమణ చేశారు. బుధవారం నాడు బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వై. మురళి కృష్ణ యాదవ్, మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కలసి మనోహర్ చారి నీ సన్మానించి, ఆయన మాట్లాడుతూ. మొనాచారి ఉద్యోగ రీత్యా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని ఎదుర్కొని అతని కృషి, పట్టుదలతో ముందుకు సాగి పోయి అతని నీ బాగా చైతన్యము చేసిన వారి కుటుంబానికి కూడా ఆయన కొనియాడారు. ప్రస్తుతం ఆయన ఆయురారోగ్యాలు. అష్టైశ్వర్యాలు చేకూర లని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్. సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, సింగిల్ విండో డైరెక్టర్ సయాబ్ గారి నారాయణ గౌడ్, వై. రామ్ రెడ్డి, కొండి యాదయ్య. ఇంద్రా నగర్ అక్రమ్. మాజీ ఎం పి టి సి రాములు. మాన్నయ్య, వీరన్న. అంకం పాండు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయాలి

## కేఎల్ఆర్ తో జల్ పల్లి కాంగ్రెస్ నాయకుల సమావేశం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 02):జులై 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనమును విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మి నారాయణ, సయ్యద్ అబ్దుల్ రవుఫ్, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి తుక్కుగూడలోని కేఎల్ఆర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిది




## – మాడ్గుల మండల విద్యాధికారి సర్దార్‌నాయక్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 02): ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, విద్యార్థులకు సౌకర్యాల కల్పనలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, పూర్వవిద్యార్థులు, దాతల తోడ్పాటు మరువలేనిదని మాడ్గుల మండల విద్యాధికారి వి. సర్ధార్‌నాయక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతనిస్తుండగా సామాజిక స్పృహ కలిగిన పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు, బూట్లు, ఇతర వస్తువులు సమకూర్చడం ఆనందకరమన్నారు. మాడ్గుల మండలం అవురుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వి. ప్రసాద్ చొరవతో ఆమనగల్లుకు చెందిన లట్టుపల్లి నవీన్‌రెడ్డి, జడ్చర్లకు చెందిన చవ్వ తేజ సొంత నిధులతో అవురుపల్లి జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు 120 జతల బూట్లు, సాక్సులు సమకూర్చారు. ఈమేరకు దాతలు సమకూర్చిన బూట్లు, సాక్సులను బుధవారం పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి మండల విద్యాధికారి, పాఠశాల గజిటెడ్ హెడ్‌మాస్టర్ వి. సర్ధార్‌నాయక్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధతో మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక గణనీయంగా పెరిగిందన్నారు. గతంలో కన్నా ఈ యేడాది ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం సంతోషకరమని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడేందుకు శాయశక్తులా కృషిచేస్తామని ఎంఇఓ సర్ధార్‌నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నాగార్జున, సింహాచలం, సుధాకర్, ప్రవీణ్, శ్రీధర్, కరుణ, అలివేలు, ప్రసాద్, సౌజన్య, అజ్మల్, మల్లేష్, హేమలత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేస్తున్న యూట్యూబ్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జులై 02) కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు,అసత్య ప్రచారాలు చేస్తున్న సిగ్నల్ టీవీ తెలుగు యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేష్ కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల ఆధార అభిమానాలతో ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డి పై , యూట్యూబ్ ఛానల్ వివిధ ప్రసార మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేస్తూ ఆయన పరువుకు నష్టం కలిగేలా వ్యవహరిస్తున్న ఛానల్ పై చట్టపరంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. యూట్యూబ్ ఛానల్ లో ప్రచారం చేసిన వీడియోలను తొలగించి, ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు.ఫిర్యాదు చేసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వసుపుల శ్రీశైలం, తాళ్ల రవీందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ ఎంపీపీ అనిత విజయ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, మెకానిక్ బాబా, ఎన్ ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, నాసర్, దుడ్డు కృష్ణ, హరిలాల్, మహేష్, పరమేష్, రాజ్ కుమార్, సురేష్. తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థినిల ఆత్మీయ సమ్మేళనం




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై0 2) : ఆమనగల్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2004 – 2005 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థినీలు బుధవారం పట్టణంలోని శ్రీలక్ష్మి కళ్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో విద్యార్థినిలు ఎంతో ఆప్యాయంగా పలకరించుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను కలుసుకోవడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా వారితో కేక్ కట్ చేయించిన అనంతరం వారిని పూలమాలశాలలతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఆట, పాటలతో అహ్లాదకరంగా గడిపి తీపి జ్ఞాపకాలను ఒకరికొకరుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, హేమలత, నారాయణ గౌడ్, లలిత, శిలా, కరుణ, రాజేశ్వరి, శోభారాణి, బుచ్చమ్మ, ఎలిజబెత్, శ్యామలాదేవి, కుమార్ పూర్వపు విద్యార్థులు స్వాతి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత – కేసు నమోదు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 02): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండ సమీపంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టివేసి కేసులు నమోదు చేసినట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు పట్టుబడ్డ ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడుతున్న కొర్ర రాజు, కొర్ర బాలు, కొర్ర శివ,, కొర్ర చంద్రకళ, మారంపల్లి శ్రీనులపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

# సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులు

### సాంబశివ అందరీవాడని కొనియాడారు సబితా రెడ్డి



బాలపూర్ మేజర్ న్యూస్(జులై 02): మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ జన్మదినోత్సవం సందర్భంగా, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులు పొందారు. సాంబశివ అందరికీ కావలసిన వారని ఆయనను శాలువాతో సత్కరించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు సూ రెడ్డి కృష్ణారెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాళ్లబండి కుమార్ గౌడ్, కాల్వ గణేష్ ముదిరాజ్, ఠాకూర్ సంజయ్ సింగ్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుజాతను సన్మానించిన ఎంఈఓ విజయ్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 02)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఎస్ ఎస్ సి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినందుకు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుజాత ను మండల విద్యాధికారి విజయకుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలు అందిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలలను తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నిరంజన్, ఉపాధ్యాయులు సునీల్ కుమార్, మంగ్యా నాయక్,రత్న రెడ్డి,శివరాం,మాజిద్, మంజుల, ఇందిరా,యశోద,అమృత,అలివేలు,సుదర్శన్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి లేక తీవ్ర ఇబ్బందులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 02):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి 16వ వార్డు తారా నగర్ లో రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తారానగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతర్గత డ్రైనేజీ , మట్టి రోడ్డు కూడా లేదన్నారు. రహదారి లో నడవడం తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. కాలనీ మధ్య మురుగు నీరు నిలవడంతో ఇంట్లోకి పాములు వస్తున్నాయన్నారు, దోమలు విపరీతంగా వృద్ధి చెంది అవి కుట్టడంతో కాలనీ వాసులు తీవ్ర విష జ్వరాల బారిన పడుతున్నామన్నారు. విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో అందకారంగా తయారైందన్నారు. డ్రైనేజీ అభివృద్ధి చేయాలని కోరగా ఔట్ లెట్ లేకపోవడంతో సమస్య అలాగనే ఉందన్నారు. కనీసం రోడ్డు అభివృద్ధి చేయాలన్నా , విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు.